

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

బుధవారం 28, మే 2025 పేజీలు - 8


# నూతన పారిశ్రామలకు వెంటనే అనుమతులు మంజూరి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నూతన పరిశ్రమల కొరకు అనుమతులు వెంటనే మంజూరి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ మీటింగ్ హాల్‌లో జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటి, టి.జి.ఐ. పాస్ కమిటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతుల గురించి సమీక్షించడం జరిగింది. అలాగే వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సకాలంలో అనుమతులు జారీ చేయవల్సిందిగా కలెక్టర్ సూచించారు. టి-ప్రైడ్ పథకం కింద 80 వాహనములకు రాయితీ మంజూరి చేయడం జరిగిందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డి.ఇ.ఇ.టి) పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. నిరుద్యోగులు డి.ఇ.ఇ.టి మొబైల్ ఆప్ ద్వారా రిజిష్టర్ చేసుకుంటే, రాష్ట్రంలోని ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. జాబ్ అలెర్ట్స్, హెచ్.ఆర్‌లతో చాట్, ఇంటర్వ్యూలు వంటి ఉపయోగకరమైన ఫీచర్లను ఉపయోగించుకోవచ్చని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలుకు ఉన్న పంచాయితీ సెక్రటరీ లాగిన్ ఇబ్బందులను క్లియర్ చేయవల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ మీటింగ్‌లో సిటిఓ బి యాదగిరి, ఎల్‌డిఎం బాపూజీ, డిటిడిఓ కె శంకర్, ఈడి ఎస్సీ కార్పోరేషన్ ఎల్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

## అటవి భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

## జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్ కన్వీనర్‌గా జరిగిన వన మహోత్సవం, అటవీ రక్షణ కమిటి సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పంచాయితీరాజ్ అలాగే డిఆర్‌డిఏ కలిసి 50.4 లక్షలు, అటవీ శాఖ 2.3 లక్షలు, మున్సిపాలిటిలు 1.3 లక్షల మొక్కలు మొత్తం 54 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధం చేశారని తెలిపారు. పంచాయితీరాజ్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ 25.87 లక్షల మొక్కలు, మున్సిపాలిటీలు 15లక్షల మొక్కలు, రెవెన్యూ 1లక్ష మొక్కలు, హెల్త్ అండ్ మెడికల్ డిపార్టుమెంట్ వారు 22500, పోలీస్ శాఖ వారు 27వేలు, ఇండస్ట్రీస్ 16వేలు, సోషల్ వెల్ఫేర్ 7వేలు, బీసీ వెల్ఫేర్ 10వేలు, ట్రైబల్ వెల్ఫేర్ 4వేల, మైనార్టీ వెల్ఫేర్ 7వేలు, ఆర్అండ్‌బి 15వేలు, ఎక్సైజ్ శాఖ వారు 2లక్షలు ఇలా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ వారు ఈత వనాలను సొసైటీల ద్వారా వారికి ఇచ్చిన స్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అటవీ రక్షణ కమిటి...**

తదుపరి అటవీ రక్షణ కమిటి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూములు ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వు ఫారెస్టు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుం



డా రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ రక్షించుకోవాలని సూచించారు. ప్రతిరోజు అటవీశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యాటనలు చేసి కబ్జాలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకుంటూ అటవీ అధికారులు డీప్ ఫారెస్ట్ భూముల హద్దులు, మిగతా 2లో



# యాదగిరిగుట్ట దేవస్థానంలో భద్రత వైఫల్యం ?

## - నామమాత్రపు తనిఖీలు ?

## - విధులు నిర్వర్తిస్తున్నట్లుగా సామాజిక మాధ్యమాలలో ఫోటోలు..?

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం లో భద్రత వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఆలయంలో భద్రత పరిశీలించే అధికారులు సరైన దృష్టి సారించక పోవడం ఒక కారణంగా చెప్పవచ్చు. ప్రస్తుతం మన దేశంలోని ప్రముఖమైన ప్రాంతాల్లో భద్రత వ్యవస్థను పటిష్టం చేశారు. దేశ రక్షణనను దృష్టిలో ఉంచుకొని దేవాలయాల్లో భద్రత వలయాన్ని కట్టుదిట్టం చేశారు. కాని తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ తిరుపతిగా భావించే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో మాత్రం భద్రత వ్యవస్థ నిద్రపోతున్నట్లుగా కనబడుతోంది. అందుకు కారణం ఆలయంలోనికి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ఫోన్లు, హ్యాండ్ బ్యాగులను, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు భక్తులు తీసుకొని వెళ్తున్న సంఘటనలు ప్రతినిత్యం కనబడుతున్నాయి. కొండపై లగేజ్, సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ భద్రపరిచే కౌంటర్లు ఉన్నప్పటికీ ఆలయం లోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు వెళ్లడం వల్ల భద్రత సిబ్బంది ఏవిధంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నే విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఆలయంలో ఎస్పీఎఫ్ సిబ్బందితోపాటు సురక్ష సంస్థ వారి సిబ్బంది కూడా క్యూలైన్ల నుండి ఆలయంలోనికి ప్రవేశించే మార్గాల్లో భక్తులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఆలయంలోనికి అనుమతించకుండా భక్తులను తనిఖీకి చేసి అనుమతించాలి కాని నామమాత్రపు తనిఖీలు చేయడంతో ఆలయం లోనికి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్, ఇతర పరికరాలు వెళ్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి యాదగిరిగుట్టకు చేరుకున్న భక్తులు కొండ కింద నుండి కొండపైకి బస్సులో, కారులో, మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకుంటారు. కొండ కింద ఎలాంటి భద్రత చెక్ పాయింట్ లేవు, అదేవిధంగా కొండ పై మిగతా 2లో

# స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం



భువనగిరి, మేజర్‌న్యూస్ : జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతి రోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

సూర్య



# మంచి మనసున్న మహారాజు డా.ర్యాకల శ్రీనివాస్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు పల్లెపాటి యాదగిరి ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయం కావడం జరిగింది. మంగళవారం హైదరాబాదులో చికిత్స పొందుతున్న హాస్పిటల్ కి వెళ్లి యాదగిరిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటాను అని తెలిపారు.


# అంగన్వాడి కేంద్రంలోని అమ్మకు భరోసా



భువనగిరి, మేజర్‌న్యూస్ : చందుపట్ల అంగన్వాడి కేంద్రంలోని అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఆదికారుల ఆదేశాల మేరకు వైద్యఆరోగ్య శాఖ స్త్రీశిశు సంక్షేమ శాఖ వారితో కలిసి గర్భిణీ ఇంటికీ వెళ్లి గవర్నమెంట్ హాస్పిటల్ లొ ప్రసవం చేయించుకునేలా గర్భిణీకి సలహాలు, భరోసాగా ఉంటాం అని తగు సూచనలు జాగ్రత్తలు అవగాహనా కల్పిస్తూ న్యూట్రిషన్ కిట్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్షేమముగా బిడ్డలను కనవచ్చునని, అందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో అన్ని సదుపాయాలు కలవని, భువనగిరిలోనే ఏరియా ఆసుపత్రిలో 24 గంటల సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాలను చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ దొడ్డి మౌనిక, సిహెచ్ రమాదేవి, పిఎంసి రేణుక, ప్రపుల, సునీత, ఐసిబిఎస్ సూపర్వైజర్ ఉమారాణి, అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ, ఆశ కార్యకర్తలు మంగమ్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్‌ల నిర్మాణానికి కృషి

చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండు అండర్ పాస్ ల నిర్మాణాలకు బీజేపీ పక్షాన కృషి చేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. హైదరాబాదు నుండి నల్గొండకు వెళుతూ చిట్యాలలో ఆగి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. చిట్యాల నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి హైవే అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. మాస శ్రీనివాస్, ఉదయ సేన, చంద్రారెడ్డి ఆయనతో ఉన్నారు.



## ఈనెల 31న హైదరాబాదులో

# టిజెఎఫ్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## - గొట్టిపర్తి భాస్కర్ గౌడ్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరిలో రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన యాదాద్రి జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ అని, 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టిడబ్ల్యూజేయు (143) రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణలు పిలుపునిచ్చారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆనాటి సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేసుకొని జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఆనాడు ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గౌరవ అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను హైదరాబాద్ జల విహార్ ఆడిటోరియంలో 31 మే 2025న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారని, ఈ సభను విజయవంతం చేయడానికి జిల్లా నుంచి



పెద్ద ఎత్తున జర్నలిస్టులు కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల రాజు, ఆసంఘం రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖాజా, నీల కిరణ్, బూడిద శ్రీహరి, కేతావత్ తిరుపతి నాయక్, జిల్లా నాయకులు హమీద్ పాషా, గడ్డమీది చంద్రం గౌడ్, జి సంజీవరావు, నర్సింగరావు, కన్నే కంటి శ్రీనివాసచారి, భువనగిరి మండల అధ్యక్షుడు కురుమిండ్ల రాజు గౌడ్, బోయిన మల్లేశం, పిన్నింటి బలరాంరెడ్డి, దండు కృష్ణ, సురుపంగ కుమారస్వామి, ఆలేరు మండల అధ్యక్షుడు గుండు మహేందర్, చెన్రాజు శేఖర్, పిట్టల రమేష్, బూడిద రిషికేష్, చుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అటవీ భూముల హద్దులు పక్కాగా గుర్తించాలని సూచించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనంతరం జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు అటవీ క్షేత్రస్థాయి పర్యటన చేసేటప్పుడు, సర్వే చేసేటప్పుడు, భూసేకరణ సర్వే చేసేటప్పుడు, పంచనామా చేసేటప్పుడు పోలీస్ శాఖ వారికి సమాచారం అందిస్తే బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అటవీ శాఖ భూములు కబ్జాకి గురైనప్పుడు అటవి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తే తమకి తప్పకుండా సమాచారం అందించాలని అటవీ భూములు కబ్జా చేసేందుకు ఉపయోగించే జెసిబిలు, ట్రాక్టర్లు, డోజర్లపై బైండోవర్ విధిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ వివి అప్పారావు, ఆర్డీఓలు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డిపిఓ యాదగిరి, డిఈఓ అశోక్, సిపిఓ కిషన్, డిఐఈఓ భానునాయక్, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్ నాయక్, దయానందరాణి, జగదేశ్వర్ రెడ్డి, అబ్కారి సూపరింటిండెంట్ లక్ష్మ నాయక్, జిల్లా పశుసంవర్ధన అధికారి శ్రీనివాస్, ఇండస్ట్రీస్ మేనేజర్ సీతారాం నాయక్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఎఫ్ఆర్ఓలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

***అవతరణ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి : కలెక్టర్***

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ రాంబాబులతో కలిసి కలెక్టర్ అధికారులతో రాష్ట్ర అవతరణ దినోత్సవంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో భద్రత వైఫల్యం ?

(మొదటిపేజీ తరువాయి)

బస్టాండు ఆవరణలో ఎలాంటి చెక్ పాయింట్, భద్రత సిబ్బంది లేకపోవడంతో భక్తులకు భద్రత లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కొండపై బస్సు ఎక్కి దిగే సందర్భాలలో ప్రతినిత్యం భక్తులకు, భక్తులకు మధ్య సంఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఆలయంలో పనిచేసే ఎస్పీఎఫ్ సిబ్బంది మరియు బిటి టీం ఒక గంట రెండు గంటలు డ్యూటీలు నిర్వహిస్తున్నట్టుగా కనబడి ఫోటోలు తీసుకొని వెళ్లడం మాత్రం జరుగుతుంది. కానీ ఆలయ ప్రముఖమైన ప్రదేశాలలో ప్రతినిత్యం భద్రత డ్యూటీలు నిర్వర్తిస్తున్నారో లేదో అనే విషయాన్ని యాదగిరిగుట్ట ఉన్నతాధికారులు (ఏసీపీ) సిసి కెమెరాలను పరిశీలిస్తే భద్రత వ్యవస్థ ఏవిధంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నే విషయం తెలుస్తుందని స్థానికులు చెబుతున్నారు. యాదగిరిగుట్టకు ఎంతో మంది అధికారులు ఎస్సైలుగా, సిఐలుగా, మరియు ఏసీపీలుగా వచ్చి తిరిగి వెళ్లిపోతున్నారు కాని యాదగిరిగుట్ట పట్టణంలోను కొండపై దేవస్థానంలోను భద్రత వ్యవస్థపై దృష్టి సారించలేదనే స్థానిక ప్రజలు అందోళన వ్యక్తపరుస్తున్నారు. కొండపై ఉన్న సిబ్బంది ఎవరైనా వీవీఐపీలు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చినప్పుడు మాత్రం భద్రత సిబ్బంది డ్యూటీలు చేస్తున్నట్లు హడావిడి చేయడం వీవీఐపీలు తిరిగి వెళ్ళగానే యదావిధిగా వ్యవహరించడం జరుగుతుంది. కేవలం ఉన్నతాధికారుల వీవీఐపీల కోసం డ్యూటీలో చేస్తున్నట్టు ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేయడం జరుగుతుంది. కానీ సామాన్య భక్తులకు ఎలాంటి భద్రత లేదనే విషయం స్పష్టంగా కనబడుతోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగి నష్టం వాటిల్లకముందే ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు దృష్టిసారించి భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

# మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## మాజీ ఎంపీటీసీ నకిరేకంటి వెంకన్న

నూతనకల్, మేజర్‌న్యూస్ : జరగనున్న మంత్రివర్గ విస్తీర్ణంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని నూతనకల్ మాజీ ఎంపీటీసీ నకిరేకంటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా భారీ మెజారిటీతో గెలుపొందిన, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేల్ కు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని వారు అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి నాగరాజు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మరికంటి అంబేద్కర్, తాళ్ల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు పల్స లింగయ్య, మాజీ ఎంపీటీసీ మట్టిపల్లి గంగయ్య, సీనియర్ నాయకులు ఆసి రెడ్డి, కందుకూరి శ్రీకాంత్, బత్తుల మల్లయ్య, బత్తుల శ్రవణ్ కుమార్, సురేష్, వీరబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### భారతదేశ తొలి ప్రధాని పండిట్

## జవహర్ లాల్ నెహ్రూ 61వ వర్ధంతి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ ప్రధాన సెంటర్‌లో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 61 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలపార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరు నారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడవెల్లి నరేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, కుందూరు రాజేందర్ రెడ్డి, వాసుల సేటు సత్యనారాయణ రెడ్డి, తక్కలపల్లి సైదులు, నామిని సుధాకర్, శివరామయ్య, చవ్వకుల రాజు, కుందూరు వెంకటరెడ్డి, వర్కాల మల్లారెడ్డి, నరేందర్ రావు, డీలర్ శీను, కత్తి వెంకటరెడ్డి, నాగార్జున రెడ్డి, లింగాల మహేష్, ఆనంద్, టింకు, మహేష్, జతవాత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మండలం కేంద్రంలోనీ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో



మంగళవారం నెహ్రూ వర్ధంతి సందర్భంగా నెహ్రు విగ్రహానికి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పినారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదయ్య,మాజీ కో ఆప్షన్ ఎండి అన్వర్, మాజీ సర్పంచ్‌లు పంతంగి స్వామి, పాలకూరి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బండారి మల్లేష్, కాంగ్రెస్ యువజన నాయకులు జంగిల్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల నర్సింహా, తీగల స్వామి, కటుకూరి మహేష్, వెంకన్న పాల్గొన్నారు.

## ఎలకల మందు తాగి మహిళ ఆత్మహత్య

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన కట్టబోయిన రాధ (30) రాధ భర్త వెంకటేష్ గత కొంతకాలంగా మద్యానికి బానిస అయి ఏమి పని చేయకుండా అప్పులు చేయడంతో అప్పుల గురించి పదేపదే ఆలోచించి మనస్థాపం చెంది కట్టబోయిన రాధ తేదీ 25.05.2025 అర్ధ రాత్రి సమయంలో ఇంట్లో ఉన్నటువంటి ఎలకల మందు తాగడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తేదీ 26.05.2025 నాడు రాత్రి 9:45 గంటలకు చనిపోయినది అని కట్టెబోయిన రాధ తల్లి గొర్ల నాగమ్మ దరఖాస్తు ఇవ్వగా గుర్రంపోడు ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ చేయనైనది.



## సిపిఐ మండల కార్యదర్శిగా తొట్ల ప్రభాకర్ గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : సిపిఐ మండల కార్యదర్శిగా తొట్ల ప్రభాకర్ గౌడ్ నాలుగవసారి ఎన్నికైనట్లు జిల్లా పార్టీ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఉమ్మడి నూతనకల్ మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన నాలుగవ మహాసభలో తొట్ల ప్రభాకర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తొట్ల ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సిపిఐ పార్టీ జిల్లా నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, రైతు సంఘం అధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్య, నాయకులు దేశోజు భాస్కరాచారి, బండి నరసయ్య పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్స్ షాప్‌లు తనిఖీ చేసిన పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పై అధికారుల సూచనల మేరకు మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసినట్లు నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. పలు షాపులలో రికార్డులను, గోదాములను, షాపులను తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని చింతపల్లి వ్యవసాయ అధికారి పీ.శ్రావణ కుమారి షాపు యజమానులకు సూచించారు. లూజ్ విత్తనాలు అమ్మిన సెకండ్ విత్తనాలు అమ్మిన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ప్రతి రైతు గుర్తింపు నెంబర్‌ను పొందాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు, రైతు గుర్తింపు నెంబర్‌ను పొందాలని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు అన్నారు. చిట్యాల మండలంలోని సుంకనపల్లి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, శివనేనిగూడెం ఉరుమడ్ల గ్రామాలలో ఏఈఓల ఆధ్వర్యంలో బుధవారం రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై ఆలోచించాలని కోరారు. రైతులు రైతు గుర్తింపు కార్డులను తప్పనిసరి పొందాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతు గుర్తింపు కార్డులు ఉన్నవారికి వర్తిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులు ఏఈఓను సంప్రదించి పాస్ బుక్ నెంబరు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వీణ కుమారి, కృష్ణకుమారి, వాసుదేవ్, మనీషా, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాల పై కేసులు నమోదు చేస్తాం

### ఎస్ఐ యుగంధర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : వాహనాల నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనదారులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని వలిగొండ ఎస్సై యుగంధర్ హెచ్చరించారు. మంగళవారం సాయత్రం రాచకొండ సీపీ ఆదేశాల మేరకు వలిగొండ చౌరస్తా భువనగిరి – చిట్యాల రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ కొందరు వాహనదారులు వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నెంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూచుకోవాల్సిన బాధ్యత వాహనదారులపైన ఉందన్నారు. మొత్తం 100 వాహనాల తనిఖీ చేసి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి 5 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన లక్ష్మీబాయి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక వ్యవసాయ మార్కెట్‌ను మంగళవారం రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ సంచాలకురాలు జి.లక్ష్మీబాయి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆర్.లక్ష్మణ్, మార్కెటింగ్ శాఖ వరంగల్ జాయింట్ డైరక్టర్ ఉప్పల శ్రీనివాస్,మార్కెటింగ్ నల్లగొండ డిఈఈ రవీందర్‌రెడ్డిలు సందర్శించి మార్కెట్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులను ఆమె గుర్తించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్‌దేశ్‌ముఖ్, మార్కెటి ంగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ వాసవివనితా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్: వాసవిక్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అమావాస్యను పురస్కరించుకుని దాతల సహకారంతో మంగళవారం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామనరేష్, వాసవిక్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, వీరవల్లి వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవివనిత క్లబ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీరాణి, తిపురిశెట్టి ప్రవళిక, హరీష్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు,దాస నాగేశ్వరరావు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, గెల్ల కొండలరావు, బూరుగు శ్రీనివాసరావు, స్వామి,గోపి,గుడిపాటి ప్రవీణ్, కనుమల్లపూడి హనుమంతరావు, కందిబండ గోపాల్, ఊటుకూరు బాలాజీ, రాజేశ్వరీ, చల్లా నిత్యశ్రీ, చిల్లంచర్ల గీతా, ఆనంద్, అరుణ,భూపతి, వరలక్ష్మీ,చేపూరి పావని, సొమిశెట్టి స్రవంతి, మణి,అపర్ణ,మౌనిక పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందస్తు అరెస్టులు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామ పంచాయతీ పాత బిల్లులను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పిలుపు మేరకు వెళుతున్న చింతపల్లి బిఆర్ఎస్ నాయకులను ముందస్తు చింతపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ మండల నాయకులు తెలిపారు.. బిఆర్ఎస్ నాయకులు వందనపు. ఆంజనేయులు, ఖాలేద్, దాచేపల్లి మధు, ఎర్ర వెంకటయ్య, మాసని పెద్దయ్య తదితరులు ఉన్నారు.

# సిపిఐ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




కోదాడ, మేజర్‌న్యూస్ : వచ్చేనెల 8న జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం కోదాడలో జరిగిన కోదాడ పట్టణ సిపిఐ నాలుగో మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలకు, కార్మికుల, కర్షకుల మధ్యతరగతి ప్రజలకు అండగా నిలి చేది కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకాలను తక్షిణమే అమలు చేయాలని, పేద ప్రజలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వమే కట్టించి లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన రుణమాఫీ హామీని పూర్తి చేసి రైతుబంధును సకాలంలో ఇచ్చి రైతులను ఆదుకోవాలని, వ్యవసాయ కార్మికులకు పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పని కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైడిమర్రి వెంకట్ నారాయణ, షర్టు పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, కోదాడ రూరల్ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, నాయకులుఉపతల శ్రీనివాస్, కట్టెకుల రమేష్, గోప్రానాయక్, షేక్ రహిమాన్, సట్టుఅంజమ్మ, పోలబోయిన కొండలు, కర్ల కాంతారావు, పంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు 21 మందితో నూతన కౌన్సిల్ నెంబర్లను, ఏడుగురుతో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

నల్లగొండ, మేజర్‌న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్ ఏతే మాద్ ఉర్దూ పత్రిక ప్రతినిధి అశ్వక్ అహ్మద్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మంగళవారం పరామర్శించేందుకు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు మాదరి యాదగిరి, జిల్లా నాయకులు పులిమామిడి మహేందర్ రెడ్డి, దోటి శ్రీనివాస్, రేవంత్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కంది వేణుగోపాల్, జుబేర్ అహ్మద్, ఫహీముద్దీన్ తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి భగవంతుడు వారికి మనోధైర్యం కల్పించాలని వారు ప్రార్థించారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడినీ తప్పనిసరిగా చేయించుకోవాలి

## చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడినీ తప్పనిసరిగా చేయించుకోవాలనీ చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని గూడపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదనీ స్పష్టం చేశారు. ప్రతి రైతుకు ఆధార్, మొబైల్ తీసుకుని వ్యవసాయ అధికారులకు ఇచ్చిన వెంటనే 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య (యూనికోడ్)ని కేటాయించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహ గౌడ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంపీలకు కృతజ్ఞతలు తెలియజేసిన పోకల దేవదాస్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అదనంగా మరొక రెండు అండర్ పాస్‌లు ఇవ్వాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కోరిక మేరకు చిట్యాల పరిధిలో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్‌కు రెండు అండర్ పాస్‌లు అందులో ఒకటి స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద, మరొకటి బస్టాండ్ దగ్గర ఇవ్వాలని హైదరాబాద్‌లోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రీజినల్ అధికారికి లేఖ రాశారు. ఈ లేక రాయడంతో చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవదాస్ మాట్లాడుతూ చిట్యాల పట్టణానికి రెండు ఫ్లైఓవర్లు చాలా ముఖ్యమని హై స్కూల్ దగ్గర ఫ్లైఓవర్ ఉండటం వల్ల విద్యార్థులు రోడ్డు దాటడానికి వీలుగా ఉంటుందని, బస్టాండ్ దగ్గర అండర్ పాస్ ఉండడం వల్ల హైదరాబాద్, భువనగిరి వెళ్లే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలియజేశారు. ఈ లేఖ రాయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రమాదాలు జరగకుండా ప్రహరీ గోడ నిర్మించాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాల్టీ కేంద్రంలోని పెద్ద చెరువు కాల్వ, బృందావన్ కాలువ ఇరువైపుల ప్రహరి గోడ నిర్మించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బందేల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ కాల్వల వైపున ప్రహరి గోడ లేక తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇటీవల పాటిమట్ల గ్రామానికి చెందిన సిహెచ్ సోమయ్య అనే వృద్ధుడు చెరువు కాలువలో పడి తలకు త్రీవ గాయాలైనాయని అన్నారు. రానున్న వర్షాకాలంలో మరింత ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, తక్షణమే మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు స్పందించి ఆయా కాలువల వైపున ప్రహారు గోడ నిర్మించాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉద్యోగుల విభాగ

# రాష్ట్ర అధ్యక్షుడుగా జాటవత్ చంద్రుడు నాయక్

## మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు రమావత్ లలిత బాయి




హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉద్యోగుల విభాగ రాష్ట్ర అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ జటావత్ చంద్రుడునాయక్, మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు న్యాయవాది రమావత్ లలిత బాయిలను ఏకగ్రీవంగా హాలియ పట్టణం ఈ నెల 24, 25లలో నిర్వహించిన శిక్షణ తరగతులలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు విద్యా ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు, తండాలో స్థానిక సమస్యలను పరిష్కరం చేయాలన్నారు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కృషి చేస్తానని అన్నారు. గిరిజన తండాలలో విద్యా వైద్యం సౌకర్యాలు కల్పించాలని కోరారు, రాష్ట్ర బాధ్యతను మాకు అప్పజెప్పినందుకు టీఆర్జిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దిరావత్ రవి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమలగిరి మండల ఐయన్‌టీయూసి అధ్యక్షులు చాంద్ పాషా




నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండల ఐయన్‌టీయూసి అధ్యక్షులుగా షేక్ చాంద్ పాషాకు నియామక పత్రం అందజేసిన మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, జిల్లా ఐయన్‌టీయూసిఅధ్యక్షులు అంబటి సోమన్న నియా మక పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన యంపి రఘువీర్, ఎమ్మెల్యే జయవీర్, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నియోజకవర్గ ఐయన్‌టీయూసి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్‌లకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కార్మిక సమస్యల పై పరిష్కారానికి కృషి చేస్తానని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనారిటీ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్ న్యూస్ : సూర్యాపేట నూతన డిఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న డి.ఎస్.పి ప్రసన్నకుమార్‌ను డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌తో కలిసి మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు ములకలపల్లి గణేష్, వాసు, మడ్డి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజం కోసం పోరాడిన ముదిగొండ రాములు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



భువనగిరి, మేజర్‌న్యూస్ : సిపిఐ భువనగిరి మండల కార్యదర్శి కీర్తి శేషులు ముదిగొండ రాములు ప్రథమ వర్ధంతి సభ ఈరోజు బస్వాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు అధ్యక్షతన జరిగింది. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ ముదిగొండ రాములు అకాల మరణం పట్ల పార్టీకి చాలా నష్టం జరిగిందని సమసమాజ నిర్మాణం దోపిడీ లేని సమాజం కోసం పోరాడిన రాములు రజక వృత్తిని వదిలిపెట్టి పార్టీ ఇచ్చిన పిలుపులను విజయవంతం చేశారని, గ్రామ కార్యదర్శి నుండి మండల కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేశారని గుర్తు చేశారు. బస్వాపురం రిజర్వాయర్ ముంపుకు గురైన రైతుల పక్షాన నిలబడి పనిచేశారని, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని పోరాటం చేశారని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. గ్రామ ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజా సమస్యలు పరిష్కారం చేశారని, నివాసాలు లేని నిరుపేదలకు స్థలాలు ఇప్పించడం తో పాటు పలు ఆందోళనలు నిర్వహించారని అన్నారు. స్థూపావిష్కరణ సిపిఐ జిల్లా కార్యదర్శి చేశారు. ప్రథమ వర్ధంతి సభలో భార్య లక్ష్మి కుమారులు ముదిగొండ శివకుమార్ ముదిగొండ ఠాగూర్, మాజీ సర్పంచులు ఉడుత సత్యనారాయణ, కస్తూరి శ్రీశైలం మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, టిఆర్ఎస్ నాయకులు ఉడుత రామచందర్ సిపిఐ నాయకులు ముసునూరు చంద్రశేఖర్, చొప్పరి సత్తయ్య, రాసాల పెంటయ్య, మచ్చ వెంకటయ్య, రాసాల కృష్ణ చిక్క బిక్షపతి, వర్రె సాయిలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి పాటించి, సుస్థిర ఆదాయాన్ని పెంపుదించుకోవాలి

## దత్తాయిపల్లి గ్రామంలో శాస్త్రవేత్తలు సూచనలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పెంపొందించుకోవాలని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మంగళ వారం మండల పరిధిలోని దత్తాయిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని దత్తాయపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని ఉమా మాట్లాడుతూ అవసరాల మేరకే రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, రసీదులను భద్రపర చాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొం దాలని, చెట్లను పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ రామరాజు, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఉద్యాన శాఖ విభాగము సహాయ ఆచార్యులు డాక్టర్ చైతన్య, డాక్టర్ సిహెచ్ రమ్యశ్రీ, చంద్రహాస్, ప్రణతి, ఏఈఓలు జెస్సి, తిరుమలరావు, గ్రామ రైతులు నరేందర్ రెడ్డి, రామ్‌రెడ్డి, ధూప్‌సింగ్, మాధవయ్య, రాజయ్య, వెంకటస్వామి,బాల మల్లేష్‌లు పాల్గొన్నారు.

### ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు

# సీఎం సహాయ నిధి అందజేస్తున్నాం

## - ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి - 157 మందికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం కోసం ఇస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నిరంతరాయంగా అందజేస్తున్నామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో కోదాడ పట్టణం, కోదాడ మండలం, అనంతగిరి మండలాలు పరిధిలోని 157 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,43,500 రూపాయల సిఎంఆర్‌ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చిందని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం చేయడమే కాక అత్యధిక నిధులు తీసుకొచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం 1992-93 ఎస్ఎస్‌సి బ్యాచ్ రాయగిరి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రాయగిరి బైపాస్‌లో గల న్యూ దీప్తి హెూటల్‌లో నిర్వయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఒక్కక్కరు మాట్లాడుతూ దాదాపు 32 సంవత్సరాల తర్వాత అందరం కలుసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, సతిష్, చిత్తరంజన రెడ్డి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు..గుండ్ల వెంకటేష్ గౌడ్, మేకల బల్ నరసింహ, సుబ్బూరి రవి, సామల రవి, గడ్డమీది వెంకటేష్, నగేష్, శేషిసుధ, శివాలిల, భ్రమరాంబ, పుష్ప, విజయ, రహిమబేగం పాల్గొన్నారు. పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళననికి వచ్చిన అందరికి వెంకటేష్ గౌడ్ తరుపున మెమోంటోలు అందించడం జరిగింది.

# రైతు వేదికలో ఫెర్టిలైజర్స్ డీలర్స్‌కి మిషన్లు పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మంగళవారం చింతపల్లి మండలంలోని ఫర్టిలైజర్ డీలర్స్ అందరికి కోరా మండల్ ఇండియా లిమిటెడ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మదనాపురం రైతు వేదిక వద్ద కొత్త ఎల్ 1 ఈ పి ఓఎస్ మిషిన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం కార్యక్రమంలో దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి, కోరా మండల్ డిస్టిక్ సేల్స్ ఆఫీసర్ సతీష్, చింతపల్లి కోరా మండల్ ఇంచార్జ్ రమేష్, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

# పురపాలక సంఘంలో ఈపీఎఫ్ అవగాహన సమావేశం

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పురపాలక సంఘం కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భవిష్యనిధి పై అవగాహన కల్పించడం జరిగినది. ఈపీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి మరియు ఈపీఎఫ్ సిబ్బంది సలీం పాల్గొని, ఉద్యోగ భవిష్య నిధికి సంబంధించి ఉద్యోగి వాటా, సంస్థ వాటా, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, మరణానంతర లాభాలు మొదలైన అంశాలపై సంపూర్ణ సమాచారం అందించారు. సిబ్బంది నుండి వచ్చిన అనేక సందేహాలను క్లియర్ చేశారు. ఈ సమావేశానికి ఔట్ సోర్సింగ్ కార్యాలయ సిబ్బంది సముచితంగా హాజరై, ఆసక్తిగా పాల్గొన్నారు.



# సిపిఐ మండల కార్యదర్శి పాపిరెడ్డి ఎన్నిక



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః సిపిఐ మండల మహాసభలు ఈ నెల 24వ తేదీన చింతలపాలెంలో జరిగాయి. కాగా మహాసభల్లో సిపిఐ మండల కార్యదర్శిగా సారెడ్డి పాపిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి ఎన్నుకున్నందుకు సిపిఐ రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో సిపిఐ బలోపేతానికి,పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ మహాసభలో 9 మంది కౌన్సిల్, ఐదుగురితో కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.

# దూరదర్శన్ ఆటపాట సీజన్ 2కు ఎంపికైన గాయని మౌనిక



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన ఆదిమల్ల మౌనిక దూరదర్శన్ యాదగిరి ఛానల్‌లో బుధవారం నుండి ప్రారంభమయ్యే ఆటపాట ఎపిసోడ్‌కు ఎంపికైయింది. డిగ్రీ పూర్తి చేసుకుని జానపద రంగంలో పీజీ చేస్తున్న మౌనిక కళలపై తనకున్న మక్కువతో జానపద గాయనిగా, వివిధ ఈవెంట్లలో సినిమా పాటలు పాడుతూ మంచి గాయనిగా రాణిస్తుంది. ప్రస్తుతం మౌనిక సంజీవ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జానపదరంగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతూ టీవీలలో వచ్చే వివిధ కార్యక్రమాలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉంది. గతంలో మధు ప్రియ నిర్వహించిన బతుకబాట కార్యక్రమంలో కూడా ఎంపికై మంచి గాయనిగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి సింగర్‌గా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. దూరదర్శన్ ఆటపాట కార్యక్రమంలో మౌనిక ఎంపిక కావడం పట్ల తెలంగాణ ఉద్యమ కళాకారులు, మిర్యాలగూడ కళావేదిక సభ్యులు అభినందించారు.

# బీసీ సంక్షేమ సంఘం 27వ వార్డు ఇంచార్జిగా శ్రీనివాస్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జాతీయ బీసీ సంక్షేమ సంఘం మున్సిపాలిటి పరిధిలోని 27వ వార్డు ఇంచార్జిగా శెట్టి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాసరావు బీసీ భవన్‌లో నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలలో బీసీ కమిటీలు ఏర్పాటు చేసినంతరం పట్టణ కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి బలమైన నాయకత్వం కోసం కృషి చేస్తాన్నారు. బీసీలంతా ఏకతాటిపై నడ వాలని, బీసీలో జరుగుతున్న అన్యాయాలపై పోరాటమే లక్ష్యంగా కమిటీలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,రాయల వెంకటేశ్వర్లు, గడ్డం అంజియాదవ్, గూడెపు దీపా, చేపూరి నరసింహాచారి, కొత్తూరి బ్రహ్మాచారి, బండి నాగేశ్వరరావు, కర్నే కృష్ణ, కీత సుధాకర్, చిలకరాజు సైదులు, జక్కుల వెంకటేశ్వర్లు, సిగినంభట్ల మధు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందించేందుకు సంఘం కృషి

## – పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రైతులకు మెరుగైన సేవలందించేందుకు సంఘం కృషి చేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జక్కుల నాగరాజుకు రూ.80 వేలు, మట్టపల్లి శైలజకు రూ.45వేలు సంబంధించి ధీర్ఘకాలిక రుణాల చెక్కులను పిఏసిఎస్ చైర్మన్ నరేందర్ వారికి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిఏసిఎస్ అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సంఘ డైరక్టర్లు కంచర్ల మధుసూదన్‌రెడ్డి,గోసుల శ్రీను,దుగ్గి బ్రహ్మం, కందుల పద్మ, భూక్యా లచ్చిరాం నాయక్, రాయల వెంకటేశ్వర్లు,సంఘ కార్యదర్శి నరేందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలి

## – మిల్లర్లు బియ్యం నాణ్యతగా ఉండేలా మర ఆడించాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మిల్లర్లు ధాన్యం దిగుమతి వెంటనే చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు సూచించారు. మంగళవారం పట్టణంలోని శృతి,శ్రీదేవి రైస్ ఇండ్రస్టీస్‌లను ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లులకు వచ్చిన లారీలను ఎక్కువ సమయం ఉంచకుండా ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని వెంటనే దిగుమతి చేసుకుని లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం మర ఆడించేటప్పుడు నాణ్యతగా ఉండేలా చూడాలని ఈసందర్భంగా సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగార్జునరెడ్డి, డిటీ నాగేందర్, సివిల్ సప్లై ఆర్ఐ ప్రమోద్, రెవిన్యూ ఆర్ఐ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఊర చెరువులోని తామర పువ్వుల వేలం పై

# సమగ్ర విచారణ జరుపాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బహిరంగ వేలం నిర్వహించకుండా గ్రామంలోని ఊర చెరువులోని తామర పువ్వులు ఒక వ్యక్తికి కట్టబెట్టిన గ్రామ పంచాయితీ కార్యాదర్శి మల్లయ్యపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ప్రకాష్ రావు, ఎంపిడిఓ సంతోష్‌కుమార్‌లకు గ్రామస్తులు మంగళవారం



వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధి కోసం మా గ్రామ పంచాయితీ ఆదాయం కొరకు ఊర చెరువులోని తామర పువ్వుల వేలంపాట ప్రతి సంవత్సరం మే నెల లేదా జూన్ నెలలో గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రజలందరికీ తెలిసే విధంగా టంక వేసి బహిరంగ వేలం పాట వేసేవారన్నారు. ఇలా చేయడం ద్వారా అధిక ధర వచ్చేదని వాటితో గ్రామంలోని మౌళిక వసతులకు, వీధిలైట్లకు, మురుగు కాలువలను శుభ్రపరుచుటకు కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేవని అన్నారు. ఈ సంవత్సరం గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజలకు తెలియకుండా తన ఇష్టానుసారంగా తీర్మానం చేశారని ఆవేదన వ్యక్తం చేశఆరు. గత సంవత్సరం ఒక లక్షా 50వేల పోయినటువంటి తామర పువ్వుల వేలం పాటని ఈ సంవత్సరం కేవలం రూ.70వేలకు తనకు నచ్చినటువంటి వ్యక్తులకు వేలం పాట లేకుండా ఎలాంటి తీర్మానం లేకుండా రాసి ఇచ్చుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకుని వెంటనే ఆ తీర్మానాన్ని రద్దుచేసి మళ్ళీ వేలంపాట నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు నగేష్, శిగ వీరస్వామి, శిగ శ్రీను, గునగంటి అంజయ్య, యర్రబోయిన శ్రీను, శిగ బిక్షపతి, కోడి రవి, బయ్య వెంకన్న, లింగాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సీడిపై జీలుగు విత్తనాల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని రైతులకు ఈ నెల 28 నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల్లో సబ్సీపై జిలుగులు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి స్వర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 కేజీల జీలుగుల బస్తా సబ్సీడిపై రూ.2138లు రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# జూన్ 3 నుండి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు

## ఇందిరమ్మ ఇండ్ల సామగ్రి కొనుగోలుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

వ్యవసాయ సీజన్ ముందే ప్రారంభమైనందున కార్యాచరణ ప్రణాళిక ముందుకు తీసుకురావాలి– రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ, వ్యవసాయ సీజన్ సంసిద్ధత, భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి రెవెన్యూ మంత్రి పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ దాన్యం సేకరణ విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్లను, అధికారులను అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని, మిగిలిపోయిన 10% ధాన్యం సేకరణలో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సేకరించాలన్నారు. ధాన్యం కొనుగోలులో భాగంగా, 12,184 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం దాన్యం సేకరణ, చెల్లింపుల వివరాలతో పాటు, ఈ సంవత్సరం చేసిన ధాన్యం సేకరణ, చెల్లింపుల పై ఎప్పటికప్పుడు బులిటిన్లను మీడియాకు తెలియజేయాలని, ఎవరైనా ధాన్యం సేకరణ పై తప్పుడు ప్రచారం చేస్తే అవసరం అయితే పోలీసు కేసులు పెట్టాలన్నారు. ధాన్యం ఉంచేందుకు అవసరమైతే స్థానిక గోడౌన్లను అద్దెకు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లర్లను పర్లేవేక్షిస్తూ ధాన్యం సేకరించాలని తెలిపారు. వానకాలం సీజన్ ముందే ప్రారంభమైనందున అందుకు తగ్గట్టుగానే ప్రణాళికలో మార్పులు చేసి ముందుకు తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో మంగళవారం నాటికి 29 శాతం అధిక వర్షపాతం నమోదయిందని తెలిపారు. గడచిన సంవత్సరాలలో వాడిన ఎరువులు, విత్తనాల వివరాలను ఆధారంగా చేసుకుని ఈ సంవత్సరం ఎంత ఎరువులు, విత్తనాలు కావాలో ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, అవసరమైతే ఇంకా ఎక్కువగా నిలువ ఉంచుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఎవరైనా ఎరువులు, విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ విత్తనాల కొరత లేకుండా చూడాలని, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, నకిలీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారి జాబితా తయారుచేసి వారిపై పిడియాక్టు నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జూన్ 3 నుండి 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. మొదటి విడతన చేపట్టిన నాలుగు పైలెట్ మండలాలలో జూన్ రెండున సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ చట్టాల సరళీకరణతో పాటు, సవరించడం భూ భారతి రైతులకు చుట్టంగా మారిందన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# కోదాడ మార్కెట్లో మౌలిక వసతుల పై ఎమ్మెల్యే సమీక్ష



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వ్యవసాయ మార్కెట్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంగళ వారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఇంజనీరింగ్ అధికారులతో మార్కెట్ కమిటీ లో కావలసిన వసతులు, నూతనంగా చేపట్టే నిర్మాణాలగురించి చర్చించారు. కావలసిన మౌలిక వసతులు పై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ ఎస్.కె బషీర్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిఎం, మంత్రులను కలిసిన ప్రభుత్వ విప్







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలసి ఆధ్యాత్మిక పర్యటన ముగించుకున్న అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డిని, దామోదర రాజనర్సింహని, తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలసి తిరుపతి, అరుణాచలం ఆలయాల ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలేరు నియోజకవర్గంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, పలు సమస్యలను చర్చించారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో ప్రారంభమైన 18వ వార్షికోత్సవ పూజలు

## మొదటి రోజు గణపతి పూజ, భూతబలి యాగశాల ప్రవేశం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో 18వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి అని ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి. ధనుంజయ గుప్తా, కమిటీ సభ్యులు తెలిపారు. మే 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు ముక్కామల పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శ్రీధర స్వామీజీ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం గణపతి ప్రార్థన, గోపూజ, భూతబలి యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రము అంకురారోహణ, మహా మండప ఆవాహన, అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర ఆహ్వానములు, నవ కలిశార్చన, ద్వాదశ ఆలాపన, ధ్వజారోహణ, నీరాజన మంత్రపుష్పములు, రాజోపాచార ములు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. 28వ తేదీ బుధవారం ఉదయం గవ్యాంత పూజలు, వాస్తు పూజ, వాస్తు హెూమము, సహస్ర మోదక లక్ష్మీ గణపతి లక్ష్మీ కుబేర సైతం సుదర్శన హెూమములు, హెూమము, నీరాజనం, మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. 29వ తేదీ (గురువారం) ఉదయం 9 గంటలకు "మహా పూర్ణాహుతి", ఉదయం 10 గంటలకు "గోవృషభ కళ్యాణం" ఉదయం 11 గంటలకు తెలంగాణ తిరుమల "స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య కళ్యాణం" మధ్యాహ్నం "శ్రీ సాయినాథునికి అష్టోత్తర శత కలశాభిషేకం" వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు సభ్యులు కలిపారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ సాయినాథుల వారి పల్లవి సేవ, ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపబడును అని వారు తెలిపారు. శ్రీ సాయి సన్నిధి వార్షిక మహెూత్సవానికి విచ్చేస్తున్న ముఖ్య అతిథులు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలునాయక్, నిజామాబాద్ శాసనసభ్యులు సూర్యనారాయణ, గోరక్ష మహదేవ్ గాడిల్కర్, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, శ్రీ సాయి బాబా సంస్థాన్ ట్రస్ట్ షిరిడి, శ్రీ స్వర్ణగిరి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ మానేపల్లి రామారావు, విజయలక్ష్మి. అదేవిధంగా ప్రతిరోజు నారాయణ సేవ పేర్న మహా అన్న ప్రసాదం, రాత్రి అల్పాహారం ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ గుప్తా, ట్రస్ట్ సభ్యులు వెంకటయ్య, ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమల్ల శ్రీనివాస్ అన్నారు.

# కార్మికుల భద్రత పట్టించుకోని కంపెనీ

## బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఉట్కూర్ అశోక్ గౌడ్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ పెద్ద కందుకూరు ప్రీమియర్ కంపెనీ యాజమాన్యం టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి ఏటీఎం లాగా మారింది. గతంలో గాని ఇప్పుడు గాని ఆ యొక్క కంపెనీ పైన ఈ రెండు ప్రభుత్వాలు హయాంలో పర్యవేక్షణ కొరవడింది. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న కూడా కంపెనీ యాజమాన్యం ఏం పట్టనట్టు వ్యవహరిస్తా ఉంది. దీని సొమ్ము చేసుకునే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తా ఉన్నాయి. మొన్నటికి మొన్న కందుకూరు ప్రీమియర్ ఎక్స్‌ఫ్లోజివ్‌లో, కాటేపల్లిలో ఎక్స్‌ఫ్లోజివ్ ప్రమాదం జరిగి చనిపోయిన బాధితులకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇచ్చిన దాఖలాలు లేవు, కంపెనీలపైన ఎలాంటి చర్యలు లేవు కంపెనీ యాజమాన్యాన్ని భయపెట్టి ఐదు కోట్ల డిమాండ్ చేశారని ఆలేరు ఎమ్మెల్యే మీద ప్రధాన ఆరోపణ మరి ఇది నిజమా కాదా అనేది ఆయన వివరణ ఇవ్వాలి. వీళ్లు బాధితుల పక్షాన నిలబడాల్సింది పోయి టీఆర్ఎస్, కాంగ్రెస్ తమ స్వలాభం కోసం కంపెనీని నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. కరెంట్ కనెక్షన్ తీసేసి కంపెనీ మూత పడడానికి కారణం ప్రధాన కారణం ఇప్పుడు ఉన్నటువంటి స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి బీర్లనే కారణం. కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా కంప్లీట్ నిర్వహిస్తామన్నారు. ఇప్పుడు కంపెనీ మూత పడటం ద్వారా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతాయి. కావున తక్షణం కంపెనీని తెరిపించి కార్మికులకు ఉపాధి కలిగించాలి. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల గతంలో మరి ఇప్పుడు కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇస్తున్నారు. తప్ప ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం కూడా ఇంతవరకు బాధ్యులకు అందలేదు. అంతేకాకుండా ప్రభుత్వ బలమైన చర్యలు కూడా ఇంతవరకు కంపెనీపై తీసుకోలేదు. మరీ దీంట్లో ఎలాంటి లోపాయికారి ఒప్పందం ఉందో బయట పెట్టాలి అని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా సీనియర్ నాయకులు తిరుమలరెడ్డి, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్ల భానుచందర్, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి, అశోక్, బోడ రాధా, బొమ్మగాని రాజమణి, వంశీ, సురేష్, శివ, శ్యామ్, సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజన్న చూసాడు... రోడ్ వేయించాడు

## - హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన దుబ్బ కాలువ రోడ్డు చాలా కాలంగా గుంతలమయంగా మారింది. ఇటీవల ఇంటిగ్రేటెడ్ స్కూలు స్థల పరిశీలన కోసం వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గుంతల మయమైన రోడ్డుపై ప్రజలు ఇబ్బంది పడుతున్న తీరును చూసి వెంటనే అధికారులను పిలిపించి గుంతలు పూడ్చి రోడ్డు వేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేశారు. దీంతో దుబ్బకాలువకు వెళ్లే ప్రయాణికులతో పాటు మునుగోడు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.